శ్రీ మధుర కృష్ణమూర్తి శాస్త్రి

# అనుభవ సులభ వాస్తు

1వ భాగము















- శ్రీ మధుర పాలశంకర శర్మ

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | గ్రంథారంభము | 09 |
| 2. | నిర్మాణ భేదములు | 10 |
| 3. | భూ(మి) పరీక్ష | 11 |
| 4. | స్థలంలో నీటివాటాలు | 13 |
| 5. | స్థలాలలో ఎత్తు పల్లాలు | 15 |
| 6. | ప్రహారిగోడల హెచ్చు పల్లాలు | 17 |
| 7. | ప్రహారి (ప్రాకారపు) గోడలపై ఉప గృహాలు నిర్మించుట –వాస్తుశాస్త్రము యొక్క సలహాలు | 17 |
| 8. | ఈశాన్య పల్లానికి –కోసుకి సలహాలు | 23 |
| 9. | యింటికి ఎత్తు పల్లాలు | 24 |
| 10. | ఈశాన్యంలో వంటయిల్లు–మరుగుదొడ్లు మొ॥నవి | 26 |
| 11. | నైరృతిని గురించి గల ప్రచారం | 28 |
| 12. | నైరృతి ఎత్తుకి సలహాలు | 30 |
| 13. | గుమ్మములు – వాటికి స్థానములు | 31 |
| 14. | గుమ్మములు – కిటికీలు – వీని సంఖ్య యితరములు | 33 |
| 15. | గృహములు (ఇళ్ళు) | 37 |
| 16. | ఇంటిలోపల గదుల విషయములు | 39 |
| 17. | గృహ నిర్మాణాలలో వివిధములైన గదులు – ఉపగదులు | 42 |
| 18. | జలస్థానము | 48 |
| 19. | సోపానములు (మేడలకు మెట్లు, లిఫ్ట్‌లు మొ॥వి) | 50 |
| 20. | మేడలు, మేడలపై అంతస్థుల నిర్మాణాలు | 52 |
| 21. | వీధి శూలలు | 53 |
| 22. | గృహాలలో మొక్కలు – చెట్లు | 57 |
| 23. | గృహాలు – వాని నమూనాలు (గర్భం లేక శాల) | 58 |
| 24. | స్తంభములు నిర్మించు విధానం | 59 |
| 25. | గృహనిర్మాణాలలో సాధారణాంశాలు | 60 |
| 26. | తండ్రి–కుమారులు–అన్నదమ్ములు నివసించే విధానం | 63 |
| 27. | గదులను ఏర్పాటు చేసుకొను విధానము వాని ప్రమాణాలు | 65 |
| 28. | డూప్లెక్స్ విధానం (ఒకే స్లాబ్ కలిగిన రెండు అంతస్థుల నిర్మాణం) | 71 |
| 29. | ముగింపు | 71 |

# అనుభవ సులభవాస్తు

మహాశయులారా !

వాస్తుశాస్త్రమును గురించి వివరముగ తెలుసుకొనుటకు మీకందరకు వీలుగ వుండే విధంగా యీ క్రింద విషయాలు వ్రాయబడుచున్నాయి. శ్రద్ధతో జాగ్రత్తగా చదివి, విషయాలను బాగుగ అర్ధం చేసుకోండి. ఈ క్రింద వ్రాయబడే విషయాలకు ఆధారాలు 50 సం॥రాలకు పూర్వము నుండి వెనుకకు 15 వందల సం॥రాల మధ్య గొప్ప గొప్ప మేధావులు, వాస్తుశాస్త్ర పండితులు, శిల్పశాస్త్రమందు, నిర్మాణ శాస్త్రమునందు ఆరితేరిన వారు వ్రాసిన పుస్తకాల నుండి తీసుకొనబడిన అంశాలు. అనుభవములో 50 సం॥రాల నుండి గ్రహించబడిన విశేషాలు. ఈ క్రింద పొందుపరచడ మైనది.

ప్రస్తుతం అనగా 1944 క్రీ.శ. తరువాత ఆంధ్రరాష్ట్రంలో వాస్తుశాస్త్ర మును గురించి క్రొత్త దారి ప్రారంభమైనది. ఈ దారి క్రమముగ పెరిగి పెడత్రోవలను పట్టి ప్రజలను భయభ్రాంతులతోముంచ్చెత్తుతోంది. దురాశతో నింపేస్తోంది. మనుష్యుల బలహీనతమీద దెబ్బకొట్టి డబ్బు సంపాదించు కునే వారికి గొప్ప సాధనంగా వుంది. 40 సం॥రాల యీ మధ్య తెలుగు భాషలో వచన రూపములో పుట్టుకొచ్చినన్ని పుస్తకాలు, ఏ భాషలోను, ఏ రాష్ట్రంలోను లేవు. కేవలం మన రాష్ట్రంలోనే ఈ శాస్త్రానికింత దరిద్రస్థితి పట్టింది. మన రాష్ట్రంలో ప్రచారంలో ప్రతి మనిషి నోటిలో నుండి వచ్చే వాస్తుకు సంబంధించిన మాటలు కొన్ని ఉన్నాయి, వాటిలో యింకా వెర్రి తలలు వేసినవి మరికొన్ని వున్నాయి. ఒక్కొక్క దానినే తమముందు ప్రవేశ పెట్టుచున్నాము. దానిలోని మంచి చెడ్డలను మీరు కూడ బాగా ఆలోచిం చండి. నిజాన్ని గుర్తించండి. అసత్యాన్ని, అనుభవములో మీకు సరిపడని విషయములను తీసి పారెయ్యకుండా, ప్రశ్నించండి !

ఇక ఈ క్రింది విషయములను గమనించి, శాస్త్రీయ పద్ధతిగా ఆలోచించమని పాఠకులను కోరుతున్నాను.

వాస్తుశాస్త్రము అంటే అనేక విధములైన ఆకారములు గల స్థలములకు, నిర్మాణాలకు (కట్టడాలకు) సంబంధించిన శాస్త్రము అని అర్ధము. దీనిని ఇంగ్లీషులో 'సివిల్ ఇంజనీరింగు' అని అంటారు.

## 1. వాస్తుశాస్త్రము రెండు భాగాలు

వాస్తు శాస్త్రమును రెండు భాగాలుగా విడదీసినారు. 1. స్థలమునకు సంబంధించిన వాస్తు 2. నిర్మాణములకు సంబంధించిన వాస్తు.

ఏదైనా ఒక నిర్మాణాన్ని చేయాలంటే దానికి ఆధారాన్ని గురించి ముందుగ విచారించాలి. ఆ ఆధారం బాగావుంటే దానిమీద ఆధారపడే వస్తువుకు బలం వుంటుంది. ఆధారం బాగా లేకపోతే దానిమీద నిర్మించే వస్తువు కూడ దెబ్బ తింటుంది. ఆధారం బాగుగ వున్నప్పటికి దాని మీద వుండే వస్తువు సరిగా లేకపోతే మీదనున్న వస్తువుకే హాని కలుగుతుంది. దీనిని బట్టి ఆధారపడిన వస్తువు బాగా వుండాలి. దాని ఆధారంతో నిలబడే వస్తువు బాగా వుండాలి. ఒక్క దానితోనే సరిపోదు.

ఉదాహరణకు : ఒక కర్రనిచ్చెన చేయాలంటే బలమైన గట్టిగా వుండే కర్ర వుండాలి. దానిలో బిగించే మెట్లుకు ఉపయోగించే కర్రముక్కలు కూడ బలమైనవి వుండాలి. అంటే నిచ్చెనకు రెండు ప్రక్కల ఉన్నదండపు కర్రలు, మధ్యలో అమర్చేటటువంటి మెట్ల కర్ర ముక్కలు కూడ మంచి బలము గలవిగ వుండాలని తేలింది. ఇటువంటి బలమైన నిచ్చెనను ఆధారం చేసుకొని ఎక్కే మనిషి సరిగా జాగ్రత్తగా ఎక్కితే గమ్యస్థానాన్ని చేరుకుంటాడు. అలా కాకుండా అజాగ్రత్తగా ఎక్కినట్లయితే క్రింద పడతాడు. దీని వలన మనం తెలుసుకున్న విషయమేమిటంటే నిచ్చెన బాగుగ వుండాలి, మరియు ఎక్కే మనిషి జాగ్రత్తగా ఎక్కాలి. ఎక్కడానికి గల సూత్రాలను పాటించాలి. ఎప్పు డైనా ఒకప్పుడు నిచ్చెనలో స్వల్పలోపాలున్నా వాడుకునే వారు సరిగా పద్ధతి ప్రకారం వాడుకుంటే ప్రమాదం లేకుండ వుంటుంది.

## 2. నిర్మాణ భేదములు

వాస్తు శాస్త్రంలో భూమి ఆధారంగా నిలబడుతుంది. దానిని ఆధారంగా చేసుకొని వివిధరకాల కట్టడాలు, నిర్మాణాలు అనేక రకాలుగా వాస్తుశాస్త్రంలో చెప్పబడ్డాయి. అట్టి నిర్మాణాలను ముఖ్యంగా నాలుగు రకాలుగ శాస్త్ర కర్తలు విడగొట్టడం జరిగింది.

## 4. స్థలంలో నీటి వాటాలు

1. ఏ స్థలమైనను (చిన్నదైన, పెద్దదైన) ఎత్తు పల్లాల గురించి తూర్పు, ఉత్తరం, ఈశాన్యం, వాయవ్యం, అనే రెండు దిక్కులు, రెండు విదిక్కులు పల్లముగ వుండడం.

దక్షిణం, పడమర, ఆగ్నేయం నైరృతి అనే రెండు దిక్కులు, రెండు విదిక్కులు ఎత్తుగా వుండడం అన్ని స్థలాలకు మంచిది.

దీని వలన తెలిసినదేమనగా ఆగ్నేయముతో ప్రారంభించి వాయవ్యము వరుకుగల భాగము కొంచెము ఎత్తుగా వుండి, వాయవ్యము నుండి తూర్పు దిక్కువరుకు గల భాగం కొంచెం పల్లముగ వుంటే స్థలములో నీరు ఈశాన్య ముగ వచ్చునని, ఇది మంచిదని ఒక నిర్ణయము. ఈశాన్యంలో నుండి నీరు వీధిలోనికి పోవడానికి వీలవుతుంది.

2. స్థలమంతా సమానమైన ఎత్తుగ వుండి వీలునుబట్టి నీరు నాలుగు దిక్కులలో ఏ దిక్కునుండి వీధిలోనికి పోవుటకు వీలుగ వుంటే ఆ ప్రకారం నీరును వీధి లోనికి తూముల ద్వారా పంపడము.

3. కొన్ని స్థలాలకు ఆగ్నేయం-నైరృతి మూలల నుండి, మరికొన్ని స్థలాలకు నైరృతి వాయవ్యం మూలలనుండి యింకా కొన్ని స్థలాలకు వాయువ్యము, ఈశాన్యం మూలల నుండి నీరు వీధిలోనికి వెళ్ళడం జరుగు తుంది. దీనికి కారణం ఒక ఇంటికి తూర్పులో మాత్రమే వీధి వుంటే ఆగ్నేయ, ఈశాన్య మూలల నుండి నీరు వీధిలోనికి పోవుటకు, దక్షిణంలో వీధి వుంటే ఆగ్నేయ-నైరృతి మూలల్లో నుండి వీధిలోనికి నీరు పోవుటకు, పడమరలో వీధి వుంటే నైరృతి వాయువ్య మూలల నుండి, ఉత్తరంలో వీధి వుంటే వాయవ్య-ఈశాన్య మూలల్లో నుండి నీరు వీధిలోకి పోవడానికి తూములను పెట్టుకోమని శాస్త్రసమ్మతమైన సంగతి. గతకాలంలో కట్టిన యిండ్లకు పై విధంగానే ఏర్పాటు చేయడం జరిగింది. ఇలా చేయడం వలన వెనుకటి వారికి యే విధమైన కష్టాలు, నష్టాలు లేవని ఖచ్చితంగా తెలుసుకోవచ్చును. కాని ఈనాడు ఏ యింటికైనా ఈశాన్యంలో నుండియే నీరు పోవాలని చెప్పుచు అట్టి అవకాశాలు లేని యిండ్లలో ఈశాన్యంలో ఒక గొయ్యిత్రవ్వి వాడకపు నీరును ఆ గొయ్యిలోనికి పట్టి వీధిలోనికి ఎత్తి పోయాలని సలహా యివ్వడం జరుగుతోంది. విషయాన్ని అర్ధంచేసుకోక పోవడం వలన యజమానులను భయపెట్టిచెప్పేమాట. 1. ఆగ్నేయంలో

## 5. స్థలాలలో ఎత్తు-పల్లాలు

1. తూర్పు, ఉత్తరం, ఈశాన్యం, వాయవ్యం యీ నాలుగుదిక్కులు కొంచెము నీటివాలుకు సరిపడే పల్లం వుంటే చాలును.

2. ఆగ్నేయం, దక్షిణం, నైరృతి, పడమర, పైన చెప్పిన నాలుగు దిక్కుల కంటె కొంచెము ఎత్తుగా వుంటేచాలును. నీరు జారుటకు తగిన వాటముంటే సరిపోతుంది.

3. పెద్ద స్థలాలలో కట్టే పెద్ద పెద్ద భవనాలను కలిగినవారుగాని, వెనుకటి రోజులలో పెద్ద పెద్ద మండువాలు నిర్మించుకొని భోగ భాగ్యాల ననుభవించిన వారు, కాలక్రమంలో 100 ఏండ్ల (రెండు, మూడుతరాల) తరువాత సంపదలు తగ్గితే దానికేదో కుత్సితపు కారణం వెతికి చెప్పడమనేది శాస్త్రముకాదు. అనుభవంకాదు, లోకజ్ఞానము కాదు. కాలవశముచేత జరిగే వాటిని యిల్లు ఏమీ అడ్డుకోలేదని అనుకోవాలి.

4. భారతదేశానికి హిమాలయ పర్వతాలు ఉత్తరం, ఈశాన్యంగా వుండడం వలన భారతదేశం దరిద్రంలోనే వుంటోందిట. (ఈమాట ఒక వాస్తు పండితుని పరిశీలన.)

భారతదేశం దరిద్రదేశమే అయితే గతంలో మహమ్మదీయులు, బ్రిటిషు వారు వందలాది సంవత్సరాలు పరిపాలించారు కదా. వారు యీ దేశాన్ని పరిపాలించి దరిద్రాన్ని తీసుకువెళ్ళారా ? లేక భాగ్యాన్ని తీసుకు వెళ్ళారా? ఆలోచించండి...

భారతదేశానికి గల సంపద తక్కువేమీ లేదు అనే సంగతి బాగా లోచించిన వారికే తెలుస్తుంది.

ఈ పై మాదిరిగానే కొన్ని నగరములను కూడా పరిశీలిద్దాము.

**1. విశాఖపట్టణాన్ని పరిశీలిస్తే :** సింహాచలంతో ప్రారంభమైనకొండలు విజయనగరం వెళ్ళేరోడ్డు వరకు వున్నాయి. ఈ కొండలు బాగా ఎత్తుగా విశాఖపట్టణానికి ఉత్తరంగా వున్నాయి. యీ కొండలకు దక్షిణంగా పట్టణం ఎంత విస్తరించిందో చూడండి. అక్కడ నివసిస్తున్నవారు అంతా దరిద్రులేనా!

**2. రామండ్రిలో** కోటగుమ్మం నుండి ఇన్నీసుపేట నాళంవారి సత్రం వరుకు దక్షిణ, పశ్చిమాలు పల్లంగా వున్నాయి. తూర్పు, ఉత్తరాలు ఎత్తుగావున్నాయి. పడమరలో గోదావరి, గ్రామాన్ని బట్టి దక్షిణంగా ప్రవహి

## 13. గుమ్మములు - వాటికి స్థానాలు

ఏ యింటికైనా ముఖద్వారం (సింహద్వారం) ఎక్కడ వుండాలి? అనే విషయంలో ప్రాచీన వాస్తు గ్రంథాలలో యీ విధంగా చెప్పబడింది.

1. తూర్పు సింహద్వారం పెట్టే యెడల యింటికి ఈశాన్యంతో ప్రారంభించి ఆగ్నేయం వరుకు లోపల పొడవును కొలచి, దానిని 9 భాగాలుచేసి, లోపల నుండి ఎడమ భాగంలో 3 భాగాలను వదలి 4వ భాగంలోగాని, 6వ భాగంలోగాని పెట్టాలి. 5వ భాగంలో పెట్టాలంటే యింటియొక్క మధ్యరేఖ, ద్వారం యొక్క మధ్యభాగం ఒకటి కాకుండా సింహద్వార మధ్య భాగాన్ని ఈశాన్యానికి 1 లేక 2 అంగుళాలు జరిపి పెట్టాలి. ఇది శాస్త్రసమ్మతము 4వ వంతులో ముఖ్యము.

ఈ విధానమును మానివేసి యీనాడు ఈశాన్యములో సింహద్వారం వుండాలని ఈశాన్య మూలలో గుమ్మం పెట్టించడం, ఇది ఉచ్చస్థానం అని చెప్పడం జరుగుతోంది. దీనివలన యింటిలోనివారికి సంతానము మీద చెడు ఫలితాలు వస్తాయని ప్రాచీన గ్రంథాలలో చెప్పిన అంశాన్ని గ్రహించలేక ఈ విధంగా చెప్పడం జరుగుతోంది. ఇది చాలా పొరపాటు ఈ పద్ధతియే సరియైనదయితే గతకాలాల్లో కట్టిన ఏ యింటికైనా యిలా వుందా? చూడండి. వీరేదో గొప్ప పరిశోధన చేసినట్లు మా అనుభవం అంటూ గొప్పలు చెప్పుచున్నారు. యింటి వారికి కలిగిన దుఃఖంతో వీరికి సంబంధంలేదు.

2. దక్షిణ సింహద్వారమును పెట్టేటప్పుడు దక్షిణ దిక్కులో యింటి పొడవును కొలచి 9 భాగాలుచేసి, ఆగ్నేయము నుండి 3 భాగాలు వదలి 4వ భాగంలో పెట్టడం శ్రేయస్కరమని వాస్తుశాస్త్రకర్తల నిర్ణయం, వెనుకటి యిండ్లకు యీ ప్రకారంగానే సింహద్వారాలు పెట్టి కట్టుకున్నారు.

ఈనాటి నూతన పరిశోధనానుభవప్రవీణులు ఆగ్నేయమూలగ పెట్టించి అది ఉచ్ఛస్థానమని చెప్పి ఆగ్నేయంలో పెట్టించుచున్నారు. ఇది ఎంతవరుకు సమంజసమో ? దాని వలన కలిగే నష్టాన్ని యజమాని ఏ విధంగా పొందుతున్నాడో పట్టించుకోవడం లేదు. ఆగ్నేయమూల సింహద్వారము పెట్టి యింట్లో ప్రవేశం చేస్తే అగ్నివలన ప్రమాదాలు, జఠరకోశపు వ్యాధులు, అజీర్ణము, అగ్నిమాంద్యము వంటి రోగాలు వస్తాయి. ఇది గమనించ తగినది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Anubhava+Sulabha+Vastu+1**

* * *